GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 336 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : జులై-30-2024 | పేజీలు : 3

# అట్టుడికిన అసెంబ్లీ

## విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి

- ఒక్క యూనిట్ కూడా సోలార్ ఉత్పత్తి కాలేదు
- విచారణపై బీఆర్ఎస్‌కు ఎందుకు ఉలికిపాటు
- మాజీ సీఎం, సీఎం రేవంత్ ఆగ్రహం
- సివిల్ కాంట్రాక్టులు అన్ని వా ళ్ళ బినామీలకు ఇచ్చారు



**టీ మీడియా,జులై 29,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజూ వాడీవేడిగా కొనసాగాయి.శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ...'మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆల్రెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉంది. ఈ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. సత్య హరిచంద్రుడి వంశంలో పుట్టాం. ఆయన తర్వాత కేసీఆర్ అన్నట్లు.. విద్యుత్ కొనుగోళ్ల మీద విచారణ అడిగారు. ప్రభుత్వం ఆమోదించింది. జస్టిస్ నర్సింహారెడ్డిని నియమించడం జరిగింది. మాజీ సీఎం, మాజీ మంత్రులను విచారణకు వచ్చి వాదనని వినిపించే ప్రయత్నం చేశారు. సుప్రీం కోర్టు కమిషన్ కొనసాగించల్సిందే అని.. చైర్మన్‌ను మార్చండి అని సూచించింది. సాయంత్రం విద్యుత్ కమిషన్ కొత్త చైర్మన్‌ను నియమిస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం జరిగిందన్నారు. ఛత్తీస్గఢ్, జార?ండ్ ఏర్పాటు సమయంలో ఉత్పత్తి చేసే సంస్థలు కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్ళడంతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొందన్నారు. మాజీ సీఎం అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటుంది అని చెప్పారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన జరగాలని అలా అయితే తెలంగాణ ఇబ్బంది ఉండదు అని చెప్పారన్నారు. విభజన చట్టంలో, బిల్లులో లేని.. స్పీకింగ్ ఆర్డర్ జైపాల్ రెడ్డి విద్యుత్‌కు సంబంధించిన ఇప్పించడం జరిగిందన్నారు. జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా ఇప్పించారన్నారు. "ఇక్కడ ఉన్న పికుడుగాడు ఇవ్వడు అది చేయలేదు" అని విమర్శించారు. కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని...తాను తెలుగు దేశంలో ఉన్నప్పుడు వాస్తవాలను వివరించడం జరిగిందన్నారు. మార్షల్‌తో తనను బయట పడేయించారని ఆనాటి విషయాలను గుర్తుచేశారు.తెలంగాణను విద్యుత్ సంక్షోభం నుంచి జైపాల్ రెడ్డి, సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ బయట పడేశారన్నారు. ఏడు వేల యూనిట్ల ఉత్పత్తి నుంచి 19 వేల ఉత్పత్తి చేశామని సిగ్గు లేకుండా చెబుతున్నారన్నారు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేస్తే.. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా ఏర్పాటు జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రభుత్వం ఒప్పందాలు జరిగితే కమిషన్‌లు ఎలా వస్తాయి అంటున్నారన్నారు. ఎక్కడ నొక్కారు.. ఎక్కడ పొక్కారు అనేది తెలుసన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. తెలివితో డైరెక్ట్‌గా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు ఇచ్చారన్నారు. విచారణకు ఇస్తే.. ఎందుకు గుండెలు గుద్దుకుంటున్నారు.. బాధపడుతున్నారని ప్రశ్నించారు. సివిల్ కాంట్రాక్టులు అన్ని వీళ్ళ బినామీలకు ఇచ్చారని విమర్శించారు. కంకర నుంచి సెక్యూరిటీ గార్డుల వరకు.. వీళ్ళ సంబంధీకులకు కట్టబెట్టారని ఆరోపించారు. 2400 మెగా వట్ల విద్యుత్‌కు టెండర్లు పిలుస్తే.. బీహెచ్ఈఎల్ ఇతర కంపెనీలు పాల్గొన్నాయన్నారు. అదే తేదీ జార?ండ్‌లో 18 శాతం తక్కువకు 2400 వందల మెగా వాట్ల ఉత్పత్తికి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రాష్ట్రాన్ని ఎలా దోచుకోవచ్చు.. అనేది వాళ్ళు, వాళ్ళ గురువు చేసి చూపెట్టారన్నారు. సబ్ క్రిటికల్‌లో విద్యుత్ తక్కువ.. బూడిద ఎక్కువ వస్తుందన్నారు. సూపర్ క్రిటికల్‌లో విద్యుత్ ఎక్కువ.. బూడిద తక్కువ వస్తుంది అని మన్మోహన్ సింగ్ పక్కాగా చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పేర్కొన్నారు

### భద్రాద్రి ప్లాంట్‌లో తరచూ సమస్యలే..

దీంతో.. ఎప్పుడూ భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఏదో ఓ సాంకేతిక సమస్య తలెత్తుతూ వస్తుందని సీఎం రేవంత్? చెప్పారు. రెండున్నర ఏళ్లో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును తొమ్మిదున్నర ఏళ్ల గడుస్తున్నా పూర్తి చేయలేదని విమర్శించారు. గుజరాత్ కు చెందిన కంపెనీ నుంచి రూ. 1000 కోట్లు కమిషన్లు తీసుకుని పవర్ ప్రాజెక్టులు కట్టారని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కూడా ఇలాగే చేశారని సీఎం మండిపడ్డారు. నిజాలు చెబితే బుకాయించే పనులు చేస్తున్నారని సోనియా దయతో జైపాల్ రెడ్డి కృషితో ఇప్పుడు తెలంగాణ వెలుగులు చిమ్ముతుందని తెలిపారు.



## కమలం చక్రవ్యూహంలో చిక్కుకున్న భారత్

- భయాందోళనలో రైతులు, కార్మికులు, యువకులు
- ప్రజాస్వామ్య నిర్మాణాన్ని నాశనం చేసేబడ్జెట్
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**టీ మీడియా, జులై 29,న్యూఢిల్లీ :**

పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర బడ్జెట్ గురించి మాట్లాడుతూ..బిజెపిపై విరుచుకుపడ్డారు. దేశంలో భయానక వాతావరణం ఉందని.. దేశం ఇప్పుడు కమలం యొక్క చక్రవ్యూహంలో చిక్కుకుపోయిందని విమర్శించారు. దేశంలోని రైతులు, కార్మికులు, యువకులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు.ఒక వ్యక్తి మాత్రమే ప్రధానమంత్రి కావాలని కలలు కంటున్నారు. రక్షణమంత్రి తాను ప్రధాని కావాలని నిర్ణయించుకుంటే పెద్ద సమస్య. ఎందుకంటే భయం. మొత్తంగా దేశ ప్రజల్లో భయం నెలకొంది. ఈ భయం ఎందుకు అంత లోతుగా వ్యాపిస్తోంది? అని నన్ను నేను వేసుకున్న ప్రశ్న. బిజెపిలోని నా స్నేహితులు ఎందుకు భయపడుతున్నారు? మంత్రులు భయపడుతున్నారు. దేశంలోని రైతులు భయపడుతున్నారు. కార్మికులు, యువకులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి కారణం ప్రధాని నరేంద్రమోడీ కమలం చిహ్నాన్ని ప్రముఖంగా ప్రదర్శించడం. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం పన్నడం.' అని అన్నారు.వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్రంలో ఆరుగురు వ్యక్తుల్ని అభిమన్యుడు చక్రవ్యూహంలో బంధించి చంపారు. చక్రవ్యూహాన్ని పద్మవ్యూహం అని కూడా అంటారు. ఈ పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంది. 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం ఏర్పడింది. అది కూడా కమలం రూపంలో. ప్రధాని తన ఛాతిపై దాని చిహ్నాన్ని ధరించారు. అభిమన్యుడు ఎలా చంపాడో.. ఇప్పుడు భారతదేశంలో యువత, రైతులు, మహిళలు, చిన్న మధ్యతరహా వ్యాపారాలు అలా హత్య చేశారు. ఈరోజు కూడా భారతదేశాన్ని ఆరుగురు వ్యక్తులు నియంత్రిస్తున్నారు. నరేంద్రమోడీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ'లు. అని రాహుల్ అన్నారు. రాహుల్ ప్రసంగంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుంటూ.. 'మీరు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఇలా మాట్లాడడం తప్పు. నియమాలు, నిబంధనలను అనుసరిస్తారని నేను ఆశిస్తున్నాను. కానీ మీరు అనుసరించకపోవచ్చు. కానీ నేను మీ నుండి నేను దీనిని ఆశిస్తున్నాను. మీ ప్రసంగం నుంచి ఎన్ఎస్ఎ, అంబానీ, అదానీ పేర్లను మినహాయించి కేవలం 3 పేర్లను మాత్రమే తీసుకుంటాను. అని అన్నారు. అయితే ఈ బడ్జెట్ ప్రజలపై కత్తి కట్టిందని రాహుల్ ధ్వజమెత్తారు.భారతదేశాన్ని స్వాధీనం చేసుకున్న చక్రవ్యూహం వెనుక మూడు శక్తులు ఉన్నాయి. మొదటిది గుత్తాధిపత్యం యొక్క ఆలోచన. కేవలం ఇద్దరు వ్యక్తులే మొత్తం భారతీయ సంపదను సొంతం చేసుకునేందుకు అనుమతించాలి. ఇక రెండోవది ఏజెన్సీలు, సిబిఐ, ఇడి, ఐటి డిపార్ట్‌మెంట్స్. ఇక మూడవది రాజకీయ కార్యవకర్గం. ఈ మూడు కలిసి దేశాన్ని సర్వనాశనం చేశాయి అని అన్నారు.ఈ బడ్జెట్ ఈ చక్రవ్యూహం యొక్క శక్తిని బలహీనపరుస్తుందని, దేశంలోని రైతులకు, యువతకు, కూలీలకు, చిన్న వ్యాపారాలకు సహాయం చేస్తుందని నేను అంచనా వేశాను. కానీ ఈ బడ్జెట్ ఏకైక లక్ష్యం గుత్తాధితప్యం వ్యాపారం, ప్రజాస్వామ్య నిర్మాణాన్ని నాశనం చేసే రాజకీయ గుత్తాధిపత్యం. దీని ఫలితం భారతదేశానికి ఉపాధి కల్పించే చిన్న, మధ్యతరహా వ్యాపారాలను దెబ్బ తీయడం.

నోట్ల రద్దు, జిఎస్‌టి, పన్ను, ఉగ్రవాదం వంటి ద్వారా దాడులు చేయడం. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన ఈ చక్రవ్యూహం వల్ల కోట్లాది మంది ప్రజలు నష్టపోతున్నారు అని అన్నారు.మీరు నిర్మించిన ఈ చక్రవ్యూహాన్ని కులగణన, ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించడం వంటి వాటి ద్వారా మేము విచ్ఛిన్నం చేయబోతున్నాం. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా ఈ సభలో ఇండియా బ్లాక్ ఈ సభలో వాటిని ఆమోదిస్తాము అని ఆయన అన్నారు. దేశంలోని టాప్ 500 కంపెనీల్లో యువతకు ఇంటర్న్‌షిప్‌లు చేసే అవకాశం కల్పించడంపై రాహుల్ కేంద్రంపై మండిపడ్డారు. ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నీట్ - యుజిసి పేపర్ లీకేజీపై బడ్జెట్ ప్రసంగంలో మాట్లాడలేదు. ఇది దేశ యువతను తీవ్రతంగా ప్రభావితం చేస్తుంది. గత పదేళ్లలో దేశంలో పేపర్ లీకేజీకి సంబంధించి 70 కేసులు నమోదయ్యాయి అని ఆరోపించారు. ఇక బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ముందు సాంప్రదాయకంగా జరిగే హల్వా వేడుకకకు సంబంధించిన ఫొటోను రాహుల్ సభలో చూపారు. 'ఈ ఫొటోలో ఒక్క ఓబిసి లేదా గిరిజన, దళిత అధికారిని నేను చూడలేదు అని అన్నారు.

# దొంగతో కుమ్మక్కైన మాజీ ఈవో, మాజీ ఎస్పీ, సీఐలు

## వాటాలు పంచుకున్న పోలీస్ అధికారులు..

- శాసనమండలి సాక్షిగా.. దేవాదాయ శాఖ మంత్రి ప్రకటన.
- వెంకన్న కొలువులో వెలుగు చూసిన "ఆధర్మం"




**టి మీడియా, జూలై 29,అమరావతి:**

గత ఐదేళ్ల వైసిపి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక సంస్థ లో జరిగిన అక్రమాలు, అధర్మాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అక్రమార్కుల పాపం పండిపోవడంతో సాక్షాత్తు తిరుమల వెంకన్న ఈ అక్రమాలను ఇలా వెలుగులోకి తెస్తున్నారని భావిస్తున్నారు. తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు ఎంతో భక్తితో వేసిన కోట్లాది రూపాయల విదేశీ కరెన్సీ నోట్ల కానుకలు దొంగతనానికి గురై వాటిని ఆస్తుల రూపంలో కూడబెట్టుకున్న ఒక నేరస్తుడి నుండి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా ఆ దొంగతోనే కుమ్మక్కై సంస్థ పరువు పోతుందనే సాకుతో అతని ఆస్తులను టీటీడీకి విరాళంగా కొంత ఇప్పించి, మరికొంత దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న విధంగా అప్పట్లో ఈవో గా పని చేసిన ఆధర్మాధికారి, ఎస్పీ స్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారి, సీఐ స్థాయి పోలీస్ అధికారులు కొన్ని ఆస్తులను నేరస్తుడి నుండి తమకు మళ్ళించుకోవడం చూస్తుంటే ఇలాంటి క్రిమినల్స్ ను ఏమనాలో.?.. తిరుమలేశుడు ఇంతకాలం ఎందుకు కళ్ళు మూసుకుని ఉన్నాడో కూడా అర్థం కావడం లేదు. శాసనమండలి లో సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిన్నటి రోజున ఈ అంశంపై సభలో వివరణ ఇస్తూ, సంఘటనలోని పూర్వపరాలను విచారించి, తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసిన విదేశీ కరెన్సీ నోట్లు కానుకలు పరకామణిలో లెక్కింపు కార్యక్రమంలో దొంగతనానికి పాల్పడిన పెద్ద జీయర్ మఠానికి సంబంధించిన రవికుమార్ అనే వ్యక్తి పైన, ఈ సంఘటనను పక్కదారి పట్టించిన అప్పటి ఈవో అధర్మారెడ్డి పైన, అప్పటి ఎస్పీ, సిఐలపైన, అవినీతికి అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇంతకాలం ఈ సంఘటనను బయట ప్రపంచానికి తెలియకుండా ఎందుకు తొక్కి పెట్టారో కూడా అప్పటి పాలకమండలి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. తిరుమల కొండపై సంచలనం కలిగించిన ఈ కుంభకోణం అధర్మ పాపపు కార్యక్రమాల వెనుక వివరాలను ఒకసారి పరిశీలిస్తే.......తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసే కానుకల ద్వారా ప్రతినిత్యం నాలుగు కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. శ్రీవారి ఆలయ వ్యవహారాల సాంప్రదాయాలను పర్యవేక్షించే ఆలయ పెద్దగా పెద్ద జీయర్ స్వామి వ్యవహరిస్తుంటారు. ఆయన వద్ద శిష్యరికం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణిలో హుండి కానుకలను లెక్కిస్తుంటారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం పెద్ద జీయర్ స్వామీజీ కి చెందిన వారిని ఆలయం లోపలికి వెలుపలికి వచ్చే సమయంలో పెద్దగా తనిఖీ చేయడం జరగదు. కానీ ఓ రోజు అనుకోకుండా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పరకామణికి వెళ్లి వస్తున్న రవికుమార్ ను ఆకస్మికంగా వెలుపలికి వెళుతుండగా తనిఖీ చేశారు. దీంతో ఆయన వద్ద అనూహ్యంగా మలమూత్ర విసర్జన ప్రదేశంలో దాచి ఉంచుకొని దొంగతనంగా తీసుకెళున్న విదేశీ యూఎస్ డాలర్లు భారీ ఎత్తున బయటపడ్డాయి.

ఆశ్చర్యపోయిన టిటిడి విజిలెన్స్ అధికారులు మొత్తం కూపీ లాగారు. ఇంతకాలం రవికుమార్ ను తనిఖీ చేయకపోవడం ఎంత పెద్ద తప్పిదమో తెలుసుకుని ఆలోచనలో పడ్డారు. గత 20 ఏళ్లుగా పరకామణిలో కానుకలను లెక్కింపు చేస్తున్న రవికుమార్ ప్రతిరోజు ఇలా మలమూత్ర విసర్జన ప్రాంతంలో సీసీ కెమెరాలకు ఒక సైతం దొరకకుండా యూఎస్ డాలర్లు, విదేశీ కరెన్సీ మాత్రమే దొంగతనంగా తీసుకెళ్తుండేవాడు. మలమూత్ర విసర్జన ప్రాంతంలో ఇలా విదేశీ కరెన్సీని దొంగతనం చేసేందుకు కోసమే చెన్నైలో ఒక ఆసుపత్రిలో మలమూత్ర విసర్జన ప్రాంతంలో విదేశీ కరెన్సీని దాచి ఉంచేందుకు ప్రత్యేకంగా సర్జరీ చేసి ఏర్పాట్లు కూడా చేసుకున్నారని తెలిస్తే మరింత ఆశ్చర్యం కలిగించక మానదు. కానీ ఇది వాస్తవం అని తేలింది. ఇలా విదేశీ కరెన్సీ ని యదేచ్చగా అందరి కళ్ళు కప్పి దొంగతనం చేస్తూ రవికుమార్ దాదాపు 150 కోట్లకు పైగా విలువచేసే ఆస్తులు అపార్ట్మెంట్లు, ప్లాట్లు, స్థలాలు, ఆభరణాలు, తదితర ఆస్తులు, కూడబెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైంది. జూలై 2022లో బయటపడిన ఈ అక్రమ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నొక్కి పెట్టేందుకు అప్పటి ఈవో, ఎస్పీ, తిరుమలలో పనిచేసే ఒక సీఐ రంగంలోకి దిగారు. వ్యవహారం బయటకు పడకుండా కొంతకాలం నొక్కి పెట్టారు. శ్రీవారి సొమ్మును నొక్కేసిన నిందితుడు రవికుమార్ వద్దనుండి ఆస్తులను జప్తు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అతనికి శిక్షపడేలా చేసి దేవుడికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాల్సిన అధికారులు టీటీడీ సంస్థ పరువు బజారున పడుతుందని చిన్న సాకు చూపించి తెర వెనుక భారీ ఎత్తున అక్రమాలకు తెగబడ్డారు. అతని ఆస్తులు అన్ని లెక్క కట్టారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి స్వయంగా నిందితుడు రవికుమార్ విరాళంగా ఇస్తున్నట్లుగా సృష్టించి కొన్ని ఆస్తులను టిటిడి సంస్థ పేరిట రాయించారు. నిందితుడు రవికుమార్ పేరిట ఉన్న మరికొన్ని ఆస్తులను పోలీస్ అధికారులు తమ బంధువుల పేరిట రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయాన్ని అప్పట్లో నిందితుడు రవికుమార్ కూడా పోలీసులు తమను విచారణ పేరిట వేధిస్తున్నారని ఆరోపణలు చేయడం గమనార్హం. కానీ ఈ విషయాన్ని నిందితుడి ఆరోపణలుగా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు. కానీ తెర వెనుక సూత్రధారులు మాత్రం నిందితుడైన రవికుమార్ ను అన్ని విధాల పీల్చి పిప్పి చేశారు. ఇంత పెద్ద సంఘటనపై మళ్లీ భవిష్యత్తులో సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందనే దూర ఆలోచనతో రవి కుమార్ పై తేలికపాటి చిన్న పెట్టీ కేసు పెట్టారు. ఆ కేసును కూడా లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించేశారు. రవికుమార్ కు చెందిన ఆస్తులను టిటిడి పేరిట రాయించుకున్న సందర్భంలో మాత్రం ఆయన ఆస్తులు టీటీడీకి విరాళం ఇస్తున్నట్లుగా పాలకమండలిలో ఒక తీర్మానం కూడా ఆమోదించారు. అయితే ఈ తీర్మానాన్ని మీడియాకు వెల్లడించకుండా రహస్యంగా అలాగే ఉంచేశారు. దొంగతనం చేసిన దొంగను కాపాడేందుకు తాము దొంగలుగా మారి దొంగకు చెందిన ఆస్తులు పంచుకుని తప్పుల మీద తప్పులు చేసిన అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి ఇప్పుడు దొరికిపోయారు. అయితే ఈ సంఘటనపై లోతుగా పరిశోధనాత్మక అంశాలన్నీ వెలుగులోకి తీసుకొచ్చి మీడియా ద్వారా అప్పట్లోనే గట్టి ప్రయత్నం చేసిన ఒక ఎలక్ట్రానిక్ మీడియా సంస్థకు చెందిన నలుగురు మీడియా ప్రతినిధులపై టీటీడీ లో ఆధర్మ పాలన వెలగబెట్టిన అధికారి అక్రమ కేసులు బనాయించారు. అక్రమాలకు వంత పాడిన పోలీసు అధికారులు మీడియా ప్రతినిధులను వెతికి పట్టుకొని అరెస్టు చేయించే ప్రయత్నం చేశారు. ఆ విధంగా తమ ఈగో ఇజాన్ని చల్లార్చుకునే ప్రయత్నం అధికారులు చేశారు. కానీ దేవుడున్నాడు అనే భక్తుల నమ్మకం నిజమయ్యేలా ఇప్పుడు ఈ సంఘటనపై సాక్షాత్తు పూర్తి వివరాలతో శాసనమండలిలో దేవాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి విచారణ జరిపి దోషులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షనీయం.

## కరోల్‌బాగ్‌లో విద్యార్థుల నిరసనలు

### మృతులకు కోటి రూపాయల డిమాండ్

2లో..

## జగదీష్ X మంత్రి కోమటిరెడ్డి

### సభలో వ్యక్తిగత విషయాలు

- జగదీష్ రెడ్డికి నల్గొండలో క్రిమినల్ రికార్డ్:మంత్రి
- నిరూపించు.. రాజీనామా చేస్తా: జగదీష్ రెడ్డి

3లో..

# కరోల్‌బాగ్‌లో విద్యార్థుల నిరసనలు



- మృతులకు కోటి రూపాయల డిమాండ్

**టి మీడియా, జూలై 29,న్యూఢిల్లీ :**

న్యూఢిల్లీలో ఓల్డ్ రాజిందర్ నగర్‌లోని కోచింగ్ సెంటర్‌లోకి వరదనీరు చేరడంతో శనివారం ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం జరిగిన ఈ విషాదకర సంఘటనపై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు నిరసనలు చేస్తున్నారు. ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో సోమవారం ఉదయం యుపిఎస్‌సి విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాహిల్ అనే విద్యార్థి మీడియాతో మాట్లాడుతూ.. 'గత రెండు రోజులుగా మేం ఇక్కడే కూర్చున్నాం. కానీ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎవరూ మమ్మల్ని కలవడానికి రాలేదు. మా డిమాండ్లను డిసిపికి అందించాం. మృతి చెందిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని మేం డిమాండ్ చేస్తున్నాము. కానీ ఇంతవరకు అధికారులు ఏ ఒక్క డిమాండ్‌నూ పరిష్కరించలేదు' అన్నారు., గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న లైబ్రరీలలో బయోమెట్రిక్ తప్పనిసరి చేశారు. జూలై 27వ తేదీన బయోమెట్రిక్ బ్లాక్ అయింది. దీనికారణంగా వరద వచ్చినప్పుడు విద్యార్థులు లైబ్రరీలో చిక్కుకుపోయి మృతి చెందారు. బయోమెట్రిక్స్‌కు ప్రత్యామ్నాయాలు ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఇలాంటి మరో విషాదాన్నే చూడాల్సి వస్తుంది అని మనీష్ కుమార్ అనే మరో విద్యార్థి తెలిపారు.ఇక్కడ భవనాల్లో లోపలికి ప్రవేశించాలన్నా, బయటకు వెళ్లాలన్నా అన్నీ బయోమెట్రిక్స్ నియంత్రిస్తాయి. ఒకవేళ ఏదైనా ఊహించని సంఘటన జరిగినప్పుడు మొత్తం భవనంలో బాల్కనీ ఉండదు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భవనంలో నివసించేవారిని రక్షించడానికి మార్గం లేదు. మేము తప్పించుకునేందుకు కూడా ఎలాంటి మార్గం లేదు. మా జీవితాలకు, భద్రతకు జవాబుదారీ ఎవరు? ఈ ప్రాంతంలో 70-75 శాతం లైబ్రరీలను బయోమెట్రిక్‌లే నియంత్రిస్తాయి. ఈ లైబ్రరీలన్నీ కూడా బేస్‌మెంట్‌లోనే ఉంటాయి' అని మరో విద్యార్థి పునీత్‌సింగ్ చెప్పారుఈ ఘటనపై కోచింగ్ సెంటర్ల నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి) చర్యలు ప్రారంభించింది. ఆదివారం నిబంధనలను ఉల్లంఘించినందుకు కరోల్ బాగ్‌లోని 13 కోచింగ్ సెంటర్‌ల బేస్‌మెంట్లను ఎంసిడి సీల్ చేసింది. బేస్‌మెంట్లలో అక్రమంగా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మేయర్ షెల్లీ ఒబెరాయ్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఇన్‌స్టిట్యూట్‌ల యజమానులు.. బేస్‌మెంట్ లైబ్రరీలను ఉపయోగిస్తున్న విద్యార్థులను ఖాళీ చేయమని కోరారు. ఈ ఘటనకు సంబంధించి కోచింగ్ సెంటర్ యజమాని, కో ఆర్డినేటర్ సహా ఏడుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితులపై నేరపూరిత హత్యతోపాటు ఇతర అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని డిసిపి ఎం.హర్షవర్ధన్ మీడియాకు వెల్లడించారు.



## జీఎస్టీ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్

- రూ.1000 కోట్ల గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్‌స్వాహా

**టి మీడియా, జూలై 29,హైదరాబాద్:**

వాణిజ్యపన్నుల శాఖలో రూ.1000 కోట్ల గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్‌జీఎస్టీ కుంభకోణంలో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి,సీఎస్ సోమేశ్ కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు.. మరో ఇద్దరు ఉన్నతాధికారుల పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సమాచారం. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపు ల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా.. ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్ పుట్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ విచారణలో తేలింది..ఆ శాఖ కమిషనర్ కె.రవి మూడ్రోజుల క్రితం హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(డీడీ) పోలీసులకఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఐపీసీలోని సెక్షన్లు 406, 409, 120బీ, ఐటీ చట్టంలోని సెక్షన్ 65 కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ఏ5గా సోమేశ్ కుమార్ ఉన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, జీఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీసను ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు.పంజాబ్ వ్యాపారి ఆ ఇన్వాయిసలను ఆధారంగా చేసుకుని 18ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ కౌన్సిల్ ఖాతాల నుంచి క్లెయిమ్ చేశాడు. ఈ సొమ్మును పంజాబ్ డీలరు, తెలంగాణ డీలరు పంచు కున్నారు. ఇలా తెలంగాణలోని పలువురు డీలర్లు, ఇతర రాష్ట్రాల్లోని డీలర్లు కూడబలుక్కుని సర్కారు ఖజానా నుంచి ఐటీసీని కొల్లగొట్టారు. ఇలా కొల్లగొట్టిన మొత్తం విలువ రూ.1000 కోట్లుగా ఉంటుందని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఈ ఏడాది ఫిబ్రవరి మొదట్లోనే గుర్తించారు.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## వార్తా వనరులు- కొత్త కోణాలు:

**టీ మీడియా, జులై 29,ఎడిటో రియల్ విభాగం :**

జర్నలిజం వృత్తి లోకి కొత్త వారు వస్తున్న నేపథ్యంలో.టీ మీడియా,వృత్తి నైపుణ్యం పెంచాలి అనే సంకల్పం తో...జర్నలిస్ట్ సంక్షేమం అంటే ఇల్లు,ఇంటి స్థలం మాత్రమే అనేదిమాత్రమే కాదు అని చెప్పటం కాదు అనే ఆలోచనతో చిరు ప్రయత్నంలో భాగం..

**ఇవి ఉంటే విలేకరి సామర్థ్యం వెలికివస్తుంది.....**

ఎ) కనపడే వాటిలోని వార్తలను గుర్తించడంలో
బి) కనపడని వాటిలో సారాన్ని పడగట్టి వార్తగా మార్చడంలో
సి) స్పాట్ వార్తల్లో ఇతరులు చూడలేని కొత్త కోణాలను చూడటంలో
డి) దాగున్నవాటిని వేటాడి వెలికితీవడంలో
2) సామర్థ్యం పెరగడానికి ఉండాల్సిన హెూంవర్క్....
ఎ) క్లిప్పింగులు భద్రపరుచుకోవడం
బి) ఏ సమాచారాలు ఎక్కడ దొరుకుతాయో అవగాహన కలిగిఉండటం-వాటిని సంపాదించ భద్రపర్చడం
సి) వార్తా వనరులుగా తోడ్పడే మానవ సంబంధాలు
డి) అవగాహనను పెంచుకునే అధ్యయనం, నిపుణులతో సంబంధాలు
2) సొంత, ఇతరుల అనుభవాల క్రోడీకరణ-దానిపై నోట్సు
ఎఫ్) వీలైనప్పుడల్లా టివి వార్తలు తెలుసుకుంటుండడం
ఉ) స్పాట్ వార్తల క్లూల ఆధారంగా ప్లాన్ వేసి రాయడంలో
హెద్) ఎప్పటికప్పుడు న్యూస్ డైరీ రాయడం.
ఐ) సోర్సు' సీక్రెసీని కాపాడటం.
ఏ) తలెత్తనున్న పరిణామాలపైనా, / ముందున్న అసైన్ మెంట్లపై విషయ పరిజ్ఞానంతో సిద్ధంగా ఉండాలి.
3) రాత సామర్థ్యంలో పెరగాల్సిన మెళకువ.....
ఎ) స్పందనగా రాసే పదాలనొదిలి దానికి మూలమైన వాస్తవాలను రాయడం
బి) పాఠకునికి చెప్పదలిచిన భావం వచ్చేలా, జరిగిన పరిణామాల మధ్యన సంబంధం తెలిపేలా సమగ్ర వివరాలివ్వడం
సి) జనరలైజేషన్ స్థానంలో నిర్దిష్టంగా రాయడం
డి) పాఠకాసక్తి కలిగించేలా కథనం నేదకను నిర్ణయించుకోవడం.
4) సమయ పాలన.....
ఎ) ఇవ్వాల్సిన కాలంలోపు వార్తలనివ్వాలి- వీలైనవి ముందుగా చేర్చాలి.
బి) డెస్కులో పనిని గుర్తించి వీలైనంత ముందుగా పంపించాలి.
సి) పిసి సెంటర్కు పంపే ఫైళ్లలో రాత క్రమం ఉండాలి. మరోలా అర్ధం చేసుకోవడానికి వీల్లేని రీతిలో పదాలు, వాక్యాలు రాయాలి.
డి) ఫోన్ వార్త అయితే గందరగోళానికి తావులేకుండా సంసిద్ధులై చెప్పాలి.

**ప్రత్యేక కథనం: స్పెషల్ స్టోరీ...పరిచయం :**

ఈ రోజు పత్రికలు చూడండి. ఏ పత్రిక ఎలాంటి వార్తలు ఇచ్చింది? ఏవి ఎక్కువమంది పాఠకులను ఆకట్టుకుంటాయి. ఆకట్టుకునే అంశం ఏమిటీ..?

ఫోటోలు- మేకప్-వార్తలు సమర్పించిన తీరు-ఇంకా.....సంఘటనలు కాక ప్రత్యేకంగా ఇచ్చిన కథనాలు ఆ పత్రిక ప్రతిష్టను పెంచుతాయి.. ప్రత్యేక కథనాలు అనేవి ఆ పత్రికకు మాత్రమే ప్రత్యేకం. సంఘటన లు, సభలూ , సమావేశాలు దాదాపు అన్ని పత్రికల్లోనూ వస్తాయి. ఒక పత్రికలో చదివాక మరొక పత్రికలో చదవాల్సిన అవసరం ఉండదు. మన పత్రికే చదివించాలి అంటే మనం కొన్ని ప్రత్యేక వార్తలు ఇవ్వాలి. అవే స్పెషల్ స్టోరీలు.

**స్పెషల్ స్టోరీ ప్రత్యేకత ఏమిటి?**

1 వార్తలో సమాచారం ఉంటుంది స్టోరీలో ఆ అంశంపై మన దృక్పథం ఏమిటో చెప్పవచ్చు. మంచి , చెడ్డలను విశ్లేషించవచ్చు. పాఠకుడికి ఒక దృక్పథం కలిగించవచ్చు సమకాలీన సమస్యపై దా నికి గల కారణాలపై పాఠకుడికి అవగాహన కలిగించవచ్చు. పరిష్కారం ఏమిటో, ఎక్కడుందో చెప్పవచ్చు

ప్రజాశక్తిలోని ప్రతి అక్షరం ప్రజల పక్షం. మనం ప్రజా ప్రయోజనాల కే పెద్ద పీట వేస్తాం.. ప్రజల పక్షాన నిలుస్తాం. ప్రజలు ప్రయోజనాలే కీలకంగా భావించి సమస్యను పరిశీలిస్తాం.. ఆ కోణంలోంచే పరిష్కారాన్ని అన్వేషిస్తాం.

మనం రాసే స్టోరీల్లో ఈ లక్షణాలు ఉండాలి. ఈ కోణాలనే అవిష్కరించాలి.
మనం తీసుకునే సమస్య అప్పటికి బర్నింగ్ ఇష్యు అయి ఉండాలి.
ఎక్కువమంది ప్రజల జీవితాలతో, మనోగతాలతో ముడిపడి పడినదై ఉండాలి.
ఉదా: తాగునీరు, సాగునీరు, సహదారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవినీతి, అప్పుల్లో లబ్ధిదారులు. ధాన్యానికి మద్దతు ధర లేకపోవడం వంటివి....

**కథనం ఎన్నిక, సమాచార సేకరణ :**

తొలుత రాయదగిన అంశం/సమస్యను గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు దాన్లోని కీలకాంశం పట్టుకోవాలి. ఇళ్ల పేరిట పేదలు అప్పుల్లో కూరుకపోతున్నారు.

కథనం ఎన్నిక, సమాచార సేకరణ:

తొలుత రాయదగిన అంశం/సమస్యను గుర్తించాలి. ఏ జంటలపై వివరాలు సేకరించాలి? ఎవరెవరిని కలవాలి? ఎవరి నుంచి ఏ వివరాలు సేకరించాలి? ఏని విషయాలు విన్నారు? నిర్ధారించుకోవాలి నానము దానిని వచ్చే సమాచారం పేరాన కధురాన్ని చేయాలి.

**కథనంలో ఇవి ఉండాలి:**

కథనాన్ని బంవిరిచే లెక్కలూ , ఉదహరణంగా
బాధితుల ప్రజలు ప్రత్యక్ష వ్యాఖ్యలు, వాళ్ల ఫోటోలు
- కథనాన్ని బలపరిచే ఫోటోలు..
.అధికార/ప్రజాప్రతినిధుల వివరణలు...
కథనం క్లుప్తంగా స్పష్టంగా ఉండాలి.

## ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇవ్వడం ఎమ్మెల్యే లక్ష్యం

- మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్

**టీ మీడియా,జులై 28,పెద్దపల్లి బ్యూరో :**



కాల్వశ్రీరాంపూర్ ఇల్లు లేని వారందరికీ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు లక్ష్యం అని మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాండవుల గుట్టపై నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను కాంగ్రెస్ నాయకులతో కలిసి సారయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఇంతవరకు ఈ మండలంలో ఇండ్లు లేని వారికి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేక పోయింది అన్నారు. డబుల్ బెడ్ రూములు నిర్మించి పేర్లను ప్రకటించిన అప్పటి ప్రభుత్వం ఇంతవరకు ఎవరికి కూడా డబల్ బెడ్ రూములు కేటాయించలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇల్లు లేని వారందరికీ ఇండ్లు ఇవ్వనున్నారు అన్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల ప్రకారం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూములు పరిశీలించడం జరిగింది అన్నారు. సుమారు 240 వరకు ఉన్న ఈ డబుల్ బెడ్ రూములకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ, కట్టిన డబుల్ బెడ్ రూమ్ లకు కిటికీలు, తలుపులు, మంచినీరు అందించేందుకు వాటర్ ట్యాంకు సీసీ రోడ్లు ఇవి అన్ని చేయవలసి ఉంది అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లలో ఉన్న అసౌకర్యాలను గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి పూర్తిస్థాయిలో డబుల్ బెడ్ రూముల్లో సౌకర్యాలు కల్పించి నిరుపేదలకు ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఈ అసౌకర్యాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ లలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చేందుకు రూపకల్పన చేయడం జరుగుతుంది అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునీర్ మాదాసి సతీష్ పోట్యాల మొండయ్య బంగారి రమేష్ గోలి సుధాకర్ కొంతం మధుకర్ రాణవేన క్రాంతి తాండ్ర సురేష్ గోవర్ధన్ ప్రభాకర్ కాసర్ల మల్లన్న, నవీన్ రవితేజ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బాలగోపాల్ సోదరి మాధవి కన్నుమూత

- మానవహక్కుల ఉద్యమంలో క్రియాశీల పాత్ర

**టి మీడియా, జూలై 29,సికింద్రాబాద్:**



ప్రముఖ మానవహక్కుల ఉద్యమనేత బాలగోపాల్ పెద్ద చెల్లెలు పి.మాధవి (70) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. సికింద్రాబాద్‌లోని కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలలో మాధవి కామర్స్ అధ్యాపకురాలిగా సుదీర్ఘకాలం సేవలందించారు. పీవోడబ్ల్యూ తొలితరం నాయకురాలిగా స్త్రీల హక్కుల పోరాటాల్లో పాల్గొన్నారు. ఏపీసీఎల్సీ, మానవహక్కుల వేదికల్లోనూ క్రియాశీలపాత్ర పోషించారు. మానవ హక్కులకు సంబంధించిన పలు పుస్తకాలను తెలుగులోకి అనువదించారు.అమెరికాలో స్థిరపడిన మాధవి కుమారుడు ఆదిత్య మంగళవారం స్వదేశానికి రానున్నారు. బుధవారం ఉదయం వరకు చిక్కడపల్లిలోని స్వగృహంలో బంధు, మిత్రుల సందర్శనార్థం మాధవి భౌతికకాయాన్ని ఉంచనున్నారు. అదేరోజు మధ్యాహ్నం బన్సీలాల్‌పేట శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మానవ హక్కుల ఉద్యమంలో మాధవి పాత్రను పీవోడబ్ల్యూ సంధ్య, సజయ తదితరులు గుర్తుచేసుకొన్నారు.

## మహిళల భద్రత రక్షణకై షీ టీమ్స్ తో మరింత భరోసా

- ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా ,జులై 29, వనపర్తి బ్యూరో :**




మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 63039 23211 ద్వారా పిర్యాదు చేయవచ్చు. సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూరాల డ్యాం వద్ద షీ టీమ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూరాల వద్ద గల పర్యాటకులకు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 63039 23211 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. సైబర్ నేరాలపై మోసపోయిన వ్యక్తులు 1930 కు ఫిర్యాదు చేయాలి అని చెప్పారు జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 63039 23211 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొదలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, అమరచింత పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాములు , షీ టీం కానిస్టేబుల్ కృష్ణయ్య జూరాల డాం వద్ద గల ప్రజలు, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామంలో వైద్య శిబిరం

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని ఏటిగడ్డ శాఖాపురంలో గ్రామములో వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న ప్రజలకు వైద్య శిబిరం నిర్వహిస్తున్న ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ చంద్రశేఖర్ గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారి ఇంటికీ ఇంటికి తిరిగి వైద్యము అందించి వారికి మందులు పంపిణీ చేసినారు, అనుమానిత జ్వరాలతో ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించినారు, గ్రామంలో ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని అక్కడున్న వైద్య సిబ్బంది ఏఎన్ఎం కు ఆశ కార్యకర్తలకు తెలియజేసినారు.ఈ హెల్త్ క్యాంపులో హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, ఏఎన్ఎం దీవన్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇదే చివరి ఫోటో...

- ముగ్గురు వ్యక్తులు గల్లంతు

**టీ మీడియా, జులై 29, ప్రొద్దుటూరు:**



కడప జిల్లా దువ్వూరు మండలం చల్లబసాయపల్లె సమీపంలో ని తెలుగు గంగ ప్రాజెక్టు అంతర్భాగం మైన సబ్సిడీ రిజర్వాయర్ 1 వద్ద విహారయాత్ర కోసం వెళ్లిన ప్రొద్దుటూరు కు చెందిన ముగ్గురు వ్యక్తులు గల్లంతు అయ్యారు. వారికోసం గాలింపు కొనసాగుతోంది. గల్లంతు అయిన వారిలో ప్రొద్దుటూరు పవర్ హౌస్ రోడ్డులో నివాసం ఉన్న ఎస్.కె ముధాపీర్ (22), మౌలానా ఆజాద్ వీధికి చెందిన పఠాన్ రహ్మతుల్లా (23), సుందరాచార్ల వీధికి చెందిన వేంపల్లె షాహిద్ (23) ఉన్నారు.ఆదివారం సెలవు దినం కావడంతో ఈ ముగ్గురు యువకులు మధ్యాహ్నం ఈత కోసం వెళ్లినట్లు సమాచారం. అయితే వీరు రాత్రి ఇంటికి రాకపోవడంతో ఇతర స్నేహితుల్ని వారి తల్లితండ్రులు ఆరా తీశారు. వారు ఇచ్చిన సమాచారంతో చల్లబసాయపల్లె సమీపంలో ని తెలుగు గంగ ప్రాజెక్టు అంతర్భాగం మైన సబ్సిడీ రిజర్వాయర్ 1 వద్దకు తెలుసుకొని దువ్వూరు పోలీసులను యువకుల కుటుంబ సభ్యులు ఆశ్రయించారు.సోమవారం ఉదయం చల్లబసాయపల్లె రిజర్వాయర్ వద్దకు వెళ్లిన పోలీసులు.. రిజర్వాయర్ గట్టున ఉన్న సెల్ ఫోన్లు, బట్టల ఆధారంగా యువకులు నీళ్ళలో గల్లంతు అయినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాలను నీటిలో దింపి గాలింపు చేపట్టారు. మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించేందుకు దువ్వూరు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రిజర్వాయర్ వద్దకు చేరుకున్న యువకుల స్నేహితులు, బంధువులు చేరుకున్నారు. నదిలో దిగేముందు చివరి సారిగా సెల్ఫీ తీసుకున్న యువకుల ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## గోరింటాకుతో ఆరోగ్యం సౌభాగ్యం ఆనందం

- చెన్నపద్మ , నందిమల్ల.శారద

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



ఆషాడ మాసంలో సహజ సిద్ధంగా దొరికే ప్రకృతి వరదాయని గోరింటాకు పెట్టుకుంటే మహిళలకు ఆరోగ్యం, సౌభాగ్యం, ఆనందం కలుగుతాయని వనపర్తి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు చెన్న పద్మ తెలియజేశారు. అయ్యప్ప ఆలయంలో జరిగిన గోరింటాకు పెట్టుకుందాం అనే కార్యక్రమంలో గౌరీ దేవి రుధిరాంశతో వెలసిన గోరింటాకు ఆషాడ మాసంలో పెట్టుకుంటే మహిళలకు ఆరోగ్యం ఆనందం సౌభాగ్యం కలుగుతాయని, గోరింటాకు లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, అరచేతిలో గర్భాశయ ప్రధాన నాడులు ఉంటాయి గోరింటాకు పెట్టుకోవడం వల్ల అధిక ఉష్ణాన్ని తగ్గించి గర్భాశయ దోషాలు బాధలు తగ్గిపోతాయని బాలింతలకు డెలివరీ తర్వాత గోరింటాకు గోరింటాకు ముద్దను ఇవ్వడం వల్ల ప్రసవం వల్ల కలిగే బాధలు తగ్గిపోతాయని తెలియజేశారు. శరీర ఉష్ణాన్ని బట్టి గోరింటా ముదురు లేదా ఆరంజ్ రంగులో పండుతుంది మందారంలా పండుతే మంచి మొగుడు వస్తాడని గన్నేరులా పండితే కలవారు వస్తారని గోరింటాకు పెట్టుకోవడం వల్ల స్త్రీ త్వపు హార్మోన్ పనితీరు చక్కగా అయి శరీరం మరింత కోమలంగా తయారవుతుంది అందమైన భర్త వస్తాడని భర్త ప్రేమగా చూసుకుంటాడని అంటారు. తలకు పట్టించి తల స్నానం చేస్తే జుట్టు ఆరోగ్యంగా కండిషనర్ గా పనిచేస్తుంది గోరింటాకును అతివలు ఆదరిస్తే ఆనందంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్న పద్మ పద్మశాలి సంఘం వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు,మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద ,గంజి రత్నమ్మ , కెంచె భాగ్యమ్మ, తిరుమల సక్కుబాయి, సారంగ శిరీష, వరకాల లక్ష్మి, చెన్న సరిత, శ్రీదేవి, స్వాతి, వనపర్తిపట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం, వనపర్తి జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గం పాల్గొనడం జరిగింది.

## బులియన్ జ్యువెలర్స్ మర్చంట్ ప్రమాణ స్వీకారోత్సవం

**టీ మీడియా, జులై 29, గోదావరిఖని ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర బులియన్ జ్యువెలర్స్ మర్చంట్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. కరీంనగర్ కేంద్రంలో కె ఎస్ ఎల్ గార్డెన్ లో చేపట్టిన ప్రమాణ స్వీకరణ మహెూత్సవ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ వంగళ రమేష్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులుగా జగదీష్ ప్రసాద్ వర్మ, ప్రధాన కార్యదర్శిగా చందా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వంగళ రమేష్, కోశాధికారిగా సురేష్, పెద్దపల్లి జిల్లా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుగ్గిళ్ళ రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దేవరకొండ రాజు, కోశాధికారిగా మామిడిపల్లి శ్రీధర్ లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా శ్రీనివాస్ అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర, జిల్లా పదవులు అందజేసిన ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేస్తామని, నిబద్ధతతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం పట్ల జిల్లాలోని జ్యువెలర్స్ వ్యాపారస్తులు కట్ట సదానందం, పల్లెర్ల శ్రీనివాస్, సునీల్ యాదవ్, నార్ల ప్రసాద్, మల్లికార్జున్, సదానందం, తానాజీ జాదవ్,విలాస్ జాదవ్, రాకేష్, వినోద్, నరేష్, నారాయణ, కిషన్ లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లెల

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



హైదరాబాద్ హాలియాబద్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ ఆంజనేయులు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# జగదీష్ X మంత్రి కోమటిరెడ్డి

- సభలో వ్యక్తిగత విషయాలు
- జగదీష్ రెడ్డికి నల్గొండలో క్రిమినల్ రికార్డ్:మంత్రి
- నిరూపించు.. రాజీనామా చేస్తా: జగదీష్ రెడ్డి




**టీ మీడియా,జులై 29,హైదరాబాద్:**
విద్యుత్ రంగ చర్చలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మధ్య మాటల యుద్ధం తారస్థాయిలో జరిగింది.. అసలు కంటే వ్యక్తిగత విషయాలపైనే ఇద్దరు ఫోకస్ చేసుకున్నారు.. అసెంబ్లీలో విద్యుత్ పైచర్చ సందర్భంగా ఈ మధ్య మాటల తూటాలు పేలాయి. సవాళ్లు ,ప్రతిసవాళ్లు విసురుకున్నారు. జగదీష్ రెడ్డిపై కోమటరెడ్డి విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి నల్గొండలో క్రిమినల్ రికార్డ్ ఉందని ఆరోపించారు. జగదీష్ రెడ్డిపై ఆరోపణలు నిరూపించకపోతే తన ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు కోమటిరెడ్డి. తనపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు జగదీష్ రెడ్డి. కోమటి రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నానని చెప్పారు జగదీష్ రెడ్డి.

### కోమటిరెడ్డి వ్యాఖ్యలు

జగదీశ్ రెడ్డి జీవితమంతా కిరాయి హత్యలు, దొంగతనాలు అంటూ మండిపడ్డారు మంత్రి. జగదీశ్ రెడ్డి 16 ఏళ్లు కోర్టుల చుట్టూ తిరిగారన్నారు. జగదీశ్ రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తానని సవాల్ చేశారు. ఆరోపణలు నిరూపించకుంటే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని నిండు సభలో మంత్రి ప్రకటించారు. సూర్యపేట రైస్ మిల్లులో జగదీష్ రెడ్డి దొంగతనం చేశారంటూ ఆరోపణలు గుప్పించారు.. రాంరెడ్డి హత్యకేసులో ఏ6 , ఓ హత్యకేసులో ఏ2 నిందితుడు జగదీశ్ రెడ్డి అంటూ చిట్టా విప్పారు. నల్గొండలో జగదీష్ రెడ్డికి క్రిమినల్ రికార్డ్ ఉండటంతో మా జిల్లా నుంచి ఏడాది బహిష్కరించారన్నారు మంత్రి.

### నిరూపించు.. రాజీనామా చేస్తా : జగదీష్ రెడ్డి

కాగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నారో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నారని కౌంటర్ ఇచ్చారు. తనకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుందని అంటూ . తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయానన్నారు. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది చేసుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

తాను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పుని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

### హౌజ్ కమిటీ వేయండి.. నిగ్గు తేలుతుంది..

తాను ఎక్కడా తప్పు మాట్లాడలేదన్నారు జగదీష్ రెడ్డి. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని పేర్కొన్నారు. ఈ మూడింటింలో కోర్టు నిర్దోషిగా తేల్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు లేనే లేవని తేల్చి చెప్పారు. ఒక్క కేసు నా మీద ఉన్న పెట్రోల్ బంక్ దొంగతనం కేసు అని అన్నారు. మిర్యాలగూడ కేసు మీద హౌస్ కమిటీ వేయండి.. ఒక్కటి నిర్ధారణ కాకపోయినా.. ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను. సీఎం, మంత్రి కూడా ముక్కునేలకు రాసి రాజీనామా చేయాలి అని జగదీవ్ రెడ్డి డిమాండ్ చేశారు.

### ఆయనకు ప్రతిపక్ష హెూదా వేస్ట్ : రాజగోపాల్ రెడ్డి

రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. సభకు రాని కెసిఆర్ కు విపక్ష హెూదా వేస్ట్ అంటూ వ్యాఖ్యానించారుగత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హెూదా ఎందుకు? ప్రతిపక్ష నేత హెూదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?" అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.

## భాకర్‌కు అభినందనలు తెలిపిన వాకిటి శ్రీధర్



**టీ మీడియా , జులై 29, వనపర్తి బ్యూరో :**
పారిస్ ఒలింపిక్స్‌లో మన దేశానికి తొలి పతకం అందించిన మను భాకర్‌కు అభినందనలు. పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్యం సాధించారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని కోరుకుందాము అని జిల్లా బారసా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటీ శ్రీధర్ క్రీడాకారుల సేవలను కొనియాడారు.

## అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

- డబ్బులు పంపొద్దు : అన్నపూర్ణ స్టూడియోస్




**టి మీడియా, జూలై 29,హైదరాబాద్ బ్యూరో :**
తమ ప్రొడక్షన్ హౌస్ పేరుపై కొత్త నటీనటుల ఎంపిక అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు.. డబ్బులు పంపొద్దు అంటూ %ా% తాజాగా ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటన విడుదల చేసింది. ఇలాంటి వాటి బారినపడవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, డబ్బులు పంపడం చేయొద్దని తెలిపింది. అలాగే ఫేక్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తమ నిర్మాణ సంస్థ నుంచి వచ్చే ఏ సమాచారమైనా అధికారిక సామాజిక మాధ్యమ ఖాతాలు, వెబ్ సైట్ ద్వారానే పంచుకుంటామని తెలిపింది. ఇటీవల ఇదే సమస్యను మరో చిత్ర నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ కూడా ఎదుర్కొంది. నటుడు విష్ణు మంచు నటుల గౌరవం కోసం 'మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్' ద్వారా పోరాటం చేస్తున్నారు. ఆయన గౌరవానికి భంగం కలిగించేలా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, వాటిని గట్టిగానే ఎదుర్కొంటామని, ప్రజలు ఫేక్ మెయిల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి అని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పేర్కొంది.

## సూపర్ స్టార్ మహేష్ బాబు మామ మృతి



**టి మీడియా, జూలై 29,హైదరాబాద్ బ్యూరో :**
తెలుగు సినీ ఇండస్ట్రీలో మరో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత, సూపర్‌స్టార్ కృష్ణ బావ, మహేష్ బాబు మామ ఉప్పలపాటి సూర్య నారాయణ గుండెపోటుతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. సూర్యనారాయణ బాబు కృష్ణా జిల్లాలోని రిమ్మనపూడి అనే గ్రామంలో జన్మించారు. కృష్ణ రెండవ చెల్లి లక్ష్మీ తులసిని పెళ్లి చేసుకున్న అతడు పద్మావతి ఫిలిమ్స్ బ్యానర్ స్థాపించి సినీ రంగంలోకి అడుగుపెట్టారు. నిర్మాతగా ఆయన తెలుగుతో పాటు కన్నడ, హిందీలో భాషల్లో 24 సినిమాలను నిర్మించారు. సూపర్ స్టార్ కఅష్ణతో కలిసి కురుక్షేత్రం, మనుషులు చేసిన దొంగలు, దొంగల దోపిడి సినిమాలు చేసిన సూర్యనారాయణ మహేష్ బాబు, రమేశ్ బాబులతో 'బజారు రౌడీ' సినిమాను నిర్మించారు. ఇంకా ఇవే కాకుండా అల్లుడు దిద్దిన కాపురం, శంఖారావం, అన్నదమ్ముల సవాల్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెలుగు ఇండస్ట్రీకి అందించారు. ఇక సినిమాతో పాటు రాజకీయాల్లో కూడా ప్రవేశించారు. అప్పట్లో గుడివాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్టీఆర్ పై పోటీ చేసి చిత్తుచిత్తుగా ఓడిపోయారు. అనంతరం చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి లో చేరారు.

## బకాయి పడ్డ డీఏలను విడుదల చేయాలి

- టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్



**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు పడ్డ నాలుగు డి ఏ లను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ .రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలోని టిఎన్జీవో భవనంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి మీ వెంటనే ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పారిశుధ్య కార్మికులను వెంటనే నియామించాలని కోరారు .పాఠశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించాలని,అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని గావించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు పదోన్నతులకు, బదిలీలకు నోచుకోలేదని, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చాక స్పందించి పదోన్నతులు బదిలీ చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు. జిల్లాలో టీఎస్ యూటిఎఫ్ ఉద్యమ వ్యాప్తికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి హామీద్, టీఎస్ యుటిఎఫ్ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ హనుమంతు, రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామన్ గౌడ్, కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్ ,అరుణ,అనసూయ ,తిమ్మప్ప, చిరంజీవి,లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్ నాయక్,జి. మురళి,పి.శ్రీనువాసులు, భగవంతు,ఎ.వెంకటేష్,యం. కృష్ణయ్య డి.రాము, కుర్మన్న పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమైన మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి



**టీ మీడియా, జులై 29, గోదావరిఖని ప్రతినిధి:**
ఆర్జీ-1 పరిధి లోని జీడీకే టు ఇంక్లైన్ బావిలో గాయపడిన కార్మికులకు కారకులైన అండర్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లారెడ్డి గౌడ్ తెలిపారు. జీడికే టు ఇంక్లైన్ లో సోమవారం జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ముగ్గురు కార్మికులు పనిచేస్తున్న స్థలం ప్రమాదకరంగా ఉందని మైనింగ్ సర్దార్ చెప్పిన వినిపించుకోకుండా అండర్ మేనేజర్ బలవంతంగా పనులు చేపట్టడం వల్లే టాప్ కూలి ముగ్గురి కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. యాజమాన్యం మెప్పు కోసం బొగ్గు ఉత్పత్తి ద్యేయంగా పనిచేస్తున్నారని, కార్మికుల రక్షణ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మొదటి షిఫ్ట్ సమయంలో గని ఆవరణలో ధర్నా చేపట్టారు. ప్రమాదాలకు కారణమైన అండర్ మేనేజర్ ను సస్పెండ్ చేయాలని కోరారు. బొగ్గు గనుల్లో భద్రత లేని చోట కార్మికులకు పని కల్పించరాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి ఆరెల్లిపోషం, నాయకులు సోహెల్, నాగేంద్ర కుమార్, రామస్వామి, మిట్ట శంకర్, వెంకట్ రెడ్డి, రవి, పెద్దెల్లి శంకర్, యాదగిరి సత్తయ్య, మాదాసి రామ్మూర్తి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షసప్తాహ్ కార్యక్రమం






**టీ. మీడియా,జులై 29,పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ నూతన విద్యా బోధన పాలసీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్త హ్ అనే కార్యక్రమం శుభభోజన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరీ క్షన్ బాబు పాల్గొన్నారు, ఈ క్రమంలో గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ....రాష్ట్రంలో విద్యార్థులు ఎక్కడైతే ఎక్కువ మంది ఉండి ఉపాధ్యాయ సిబ్బంది ఎక్కడైతే తక్కువ ఉన్నారో అలాంటి పాఠశాలలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో ఉపాధ్యాయ సిబ్బందిని నియమించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ చూపిస్తున్నారు, విద్యార్థిని విద్యార్థులకు న్యాయమైనవిద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం పరిధిలో నిర్వహిస్తున్న శిక్షసప్తహ్ ముఖ్య ఉద్దేశం విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించటం, నాణ్యమైన విద్య అందించడం. తల్లిదండ్రులను ఇందులో భాగస్వామ్యంలో చేయటం, విద్యార్థినీ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఈనెల 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు అనగా వారం రోజులపాటు నిర్వహించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమానికి "శుభ బోజన్" కార్యక్రమానికి జనసేన మండల కన్వీనర్ కేతి మురళి భోజన సదుపాయం కల్పించారు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్త హ్ కార్యక్రమానికిప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, మండల జనసేన మరియు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్. ఏరువా మల్లికార్జున రెడ్డి, కేతి.మురళి సీనియర్ నాయకులు బట్టి సుధాకర్ రెడ్డి చంటి. ఈదర మల్లయ్య. దొడ్డ శేషాద్రి.. దే సునాగేంద్రబాబు. కొప్పుల సుబ్బారెడ్డి. మాజీ జడ్పిటిసి . జంగిలి పిచ్చయ్య.. మైనార్టీ జిల్లా నాయకులు.షేక్ మహబూబ్ బాషా, కమ్మ వెంకటేశ్వర్లు. పండు.తంగిరాల చెన్నారెడ్డి, కేతి మురళి, యమ దాసయ్య, పండు, షేక్ మంజూర్, అంబటి వీరారెడ్డి, ఎస్కే. బాషా. ఇస్మాయిల్ షేక్ డీకే. రఫీ.పాఠశాల , విద్యార్థినీ విద్యార్థులు కు స్వయంగా భోజనం స్వయంగా వడ్డించిన. గూడూరి ఎరీకబాబు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. మరియు సిబ్బంది.విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా శుభ తిథి సహ పంక్తి భోజన కార్యక్రమం



**టి.మీడియా,జులై 29,పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల మండలంలోని అసనాబాద్.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం . శుభదినం భోజన్ కార్యక్రమంలో టి. ఎన్. టి. యు. సి.ఒంగోలు ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య. విద్యార్థులందరికీ అరటి పండ్లు. పెరుగు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ. మాట్లాడుతూ. . ఈ కార్యక్రమానికి దాతలుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆయనకు సమాజానికి ఎన్నో సేవలందిస్తున్న వ్యక్తి అని ఆయన పాఠశాల కు దూర ప్రాంతంలోని లో ఉన్నపటికీ ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా దాతగా ముందుకు వచ్చి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించినందుకు ఆయనకు ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లోని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో శిక్షసప్తాహ్ కార్యక్రమం



**టీ మీడియా, జులై 29, పెద్ద దోర్నాల :**
పెద్ద దోర్నాల మండలం లోని యడవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మొద్దు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, ఆధ్వర్యంలో అంతర్జాతీయ నూతన విద్యా బోధన పాలసీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్త హ్ అనే కార్యక్రమం మరియుశుభభోజన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డిని. యడవల్లి పాఠశాల హెడ్మాస్టర్ మరియు సిబ్బంది శాలువాతో ఘన సన్మానం చేశారు, అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి ని ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఏరువా మల్లికార్జున రెడ్డి ...మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు... ఇద్దరికీ చూపునిచ్చింది



**టీ మీడియా,జులై 29, గోదావరిఖని ప్రతినిధి:**
గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన బండారు నరసమ్మ (102) వృద్ధాప్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు.సదాశవ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ లు ఆమె కుటుంబ సభ్యులను కలిసి నేత్రదానాల పట్ల అవగాహన కల్పించారు. ఆమె కుమారుడు బండారి రాజ లింగయ్య సింగరేణి ఆర్జీ-1 ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్నారు. రాజ లింగయ్య తల్లి వృద్ధాప్యంతో మరణించడంతో ఆమె నేత్రాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ సతీష్ ఆధ్వర్యంలో నర్సమ్మ నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు తరలించారు.ఆ కుటుంబ సభ్యులకు అభినంద పత్రాన్ని అందజేశారు. ఇందులో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, రామకృష్ణారెడ్డి, సలహాదారుడు నూక రమేష్, చంద్రమౌళి, భీష్మ చారి,కవిత, అన్నపూర్ణ,రాజమౌళి, రాములు, రాజిరెడ్డి, పృథ్వీరాజ్ లు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సి.సి.కెమెరాల ఏర్పాటు కు ప్రజలు సహకరించాలి

- ఎస్సై పబ్బతి రమేష్



**టీ మీడియా జులై 29 చిన్నంబావి:**
చిన్నంబావి మండలం లోని మియ్యపూర్, బెక్కెం, గ్రామాల లోని రైతు కమిటీ సభ్యుల తో గ్రామ పెద్దల తో మరియు మహిళల తో కలిసి సీసీ కెమెరాల పై మరియు సైబర్ క్రైమ్ పై ఎస్ఐ పబ్బతి రమేష్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంత గానో దోహదపడుతాయన్నారు.మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో నేరాల ను అదుపు చేయ వచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసుల కు మూడోవ నేత్రం గా ఉపయోగపడుతుందన్నారు.

## రహదారులు చెడిపోయి వాహన దారులకు ఇబ్బందులు



**టీ మీడియా ,జులై 29,ఎండపల్లి :**
మండలం లోని అంబారిపేట గ్రామం నుండి కొండాపూర్ వెళ్లే దారి అధ్వనంగా తయారయింది ఎస్సై ఉమాసాగర్ హెచ్చరించిన ట్రాక్టర్లు కేజీ వీల్స్ డ్రైవర్లు ఓనర్లు పట్టించుకోకుండా యాదవిధిగా నడపడం, తమకేమీ పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తున్న ట్రాక్టర్ యజమానుల తీరు వల్ల రోడ్ల పరిస్థితి ఇలా తయారవుతుంది. ఈ దారిపై నడవాలంటేనే చాలా ఇబ్బందికరంగా ఉందిని వాహన చోదకుల పరిస్థితి మాత్రం పూర్తి అధ్వానంగా తయారయిందిఅని వాహన దారులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వారిపైన కఠిన చర్యలు తీసుకువాలని వాహన దారులు స్థానిక ఎస్సై ని కోరారు.

## ధరణి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్

**టీ మీడియా, జులై 29,ధర్మారం:**
మండల కేంద్రంలో ఈ నెల 31, తేదీ బుధవారం నిర్వహించే ఉచిత కంటి శుక్లా ఆపరేషన్ ధర్మారం ధరణి క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి హాస్పిటల్ సాజన్యంతో ఉచిత బస్సు ప్రయాణం,అందిస్తూ ఉచిత కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పిటల్ లో నిర్వహించబడును అని కంటి శుక్లాలతో బాధపడేవారు బుధవారం ఉదయం 8 గంటలకు సూర్య ఆదిత్య నర్సింగ్ హెూమ్ హాస్పటల్ వద్దకు రావాలని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.కంటి శుక్లలకు సంబంధించిన పెషేంట్ లు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,220, రూపాయలుతో పాటు పెషేంట్ వెంట ఒక వ్యక్తి ఉండాలని ఈ అవకశాన్ని వినియోగించు కోవాలని అన్నారు.

## వన మహెూత్సవం



**టీ మీడియా, జులై 29, గోదావరిఖని ప్రతినిధి:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి భవనంలో సోమవారం సింగరేణి సి.ఎం.డి. ఎన్.బలరామ్ మొక్కలను నాటారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటాలని, దీంతో విరివిరిగా మొక్కలు నాటడంతో కాలుష్యాన్ని కొంతవరకైనా నియంత్రించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలను నాటి సంరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు.

## చెరువు, క్యానాల్ సందర్శన



**టీ మీడియా,జులై 29,పెద్ద మందిడి :**
వనపర్తి ఎమ్మెల్లె తూడిమేఘరెడ్డి ఆదేశాల మేరకుపెద్దమందడి సాగునీరు కి సంబదించిన బుద్ధారం బ్రాంచ్ కెనాల్ ,బుద్ధారం చెరువు సందర్శించడంజరిగింది ఈ కార్యక్రములో మండల నాయకులు మాజి సర్పంచ్ వెల్టూర్ శ్రినువాస్ రెడ్డి, మాజి ఎంపిపి రఘు ప్రసాద్ ,వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మాజి జెడ్ పిటిసి వెంకటస్వామి , మాజీ హై స్కూల్ చైర్మన్ టైలర్ రవి టి ఎం ఆర్ నాయకులు కె వెంకటేశ్వర్ రెడ్డి రాఘవేంద్ర,గట్టు రాజశేఖర్,నీలం రవి తదితరులు పాల్గొనారు .

## వన్యప్రాణి సంరక్షణతోనే పచ్చని అడవులు పదిలం



**టీ మీడియా, జూలై 29, మహానంది:**
వన్యప్రాణి సంరక్షణతోనే పచ్చని అడవులు పదిలంగా ఉంటాయని ప్రిన్సిపల్ లక్ష్మణరావు పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో సోమవారం పులుల సంరక్షణ దినోత్సవాన్ని (టైగర్స్ డే ) సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచనలో అడవులు వన్యప్రాణుల సంరక్షణ, చిత్రలేఖనంలో అడవుల రక్షణ-ఆనందకర జీవనం, వకృత్వపు పోటీలో పులుల సంరక్షణ అనే అంశాలపై పోటీలను, గ్రామంలో ర్యాలీని అటవీశాఖ ఎఫ్ బీ వో ప్రతాప్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధమైన ప్రకృతి సంపదగా ఉన్న అడవులను రక్షించుకోవడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. సకల జీవరాసులకు ప్రాణాధారంగా ఉన్న నీరు, గాలి, ఆహారం పర్యా వరణ సమతుల్యత చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజేతలైన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిప౯ల్ పీర్ బాషా, కవి, తెలుగు పండితులు నీలం వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు జాకీర్, రామకృష్ణ, ఎఫ్ బీ వో పరమేశ్వరి, టైగర్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఎరువులు, పురుగు మందుల దుకాణాల తనిఖీ



**టీ మీడియా, జూలై 29, మహానంది:**
మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి డీలరు స్టాక్ రిజిస్టర్ లో ఎరువులు మరియు పురుగుమందుల వివరాలను ఏ రోజుకారోజు రికార్డు చేయాలన్నారు.నిషేధిత గడ్డి మందు గ్లైఫోసేటు ఫార్ములేషన్స్ ను అమ్మ రాదని హెచ్చరించారు. క్యాన్సర్ రోగానికి కారణమయ్యే గ్లైఫోసేటు గడ్డి మందును రైతులు కూడా కొనుగోలు చేయవద్దని,డీలర్లు రైతులకు తప్పకుండా పురుగుమందులు, ఎరువులకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని, అదేవిధంగా రైతులు కూడా ఖచ్చితంగా బిల్లును తీసుకోవాలని అన్నారు. ఎరువులను తప్పకుండా ఈ పాస్ మిషన్ ద్వారానే ఇవ్వాలని, డీలర్లను హెచ్చరించారు. డీలర్లు నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపడితే, ఎరువులు మరియు పురుగుమందుల నియంత్రణ చట్టం ప్రకారం వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు



**టీ మీడియా, జులై29, వనపర్తి బ్యూరో :**
వనపర్తి టౌన్ ఇందిరా కాలనీలో ఉన్న ఎర్రగుంటకు కాలువల ద్వారా వచ్చే మురుగునీరు ఒక దగ్గర చేరి నిల్వ ఉండి మురుగునీరు సాఫీగా వెళ్లకుండా కాలనీలో ఉన్న ఇళ్ల దగ్గరకు చెరి ముంపుకు గురవుతున్న దానిపై అట్టి మురుగునీరు ద్వారా కాలనీలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యపై కొంతమంది కాలనీ వాసులు , వార్డు నాయకుల ద్వారా మురుగునీరు వెళ్ళే విధంగా సంబంధిత అధికారులకు తూడి మేఘారెడ్డి వనపర్తి శాసనసభ్యుల దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే వారు స్పందించి ఐదో వార్డు ప్రజల సమస్యపై చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు, నిలువ ఉన్న మురుగు నీరు బయటకు వెళ్ళుటకు జేసీబీ ల ద్వారా కాలువ తవ్విన పనులను చేపట్టడం జరిగింది. సోమవారం రోజు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్. జిల్లా కమిటీ సభ్యులు ఎర్రగుంటను సందర్శించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వార్డు సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న తూడీ మేఘారెడ్డి వనపర్తి శాసనసభ్యులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ అదేవిధంగా వైస్ చైర్మన్ , సంబంధిత అధికారులకు, వార్డు కౌన్సిలర్ కి వనపర్తి జిల్లా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి టి. శ్యామ్, జిల్లా అధ్యక్షులు విశ్వం బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బాలముకుంద, జిల్లా సెక్రటరీ గద్వాల ఆంజనేయులు, కమిటీ సభ్యులు విగ్నేశ్వర చారి పాల్గొన్నారు.